# బోనస్ తో పడ్డ ఎలుక

ఆర్. కె. కటారి



ఆశల తేజస్సుతో ఉదయించాడుసూర్యుడు.

అతడేసి చుట్టుముట్టడానికి మబ్బులు ఓ మూలన సమాలోచనలు జరుపుతున్నాయి!

శ్రీనివాసరావునీ, అతడి కుటుంబ సభ్యుల్నీ ఆ ఉదయం, ఆశతట్టి నిద్రలేపి 'ఆనందం' బెడ్ కాఫీ యిచ్చింది అది సేవించిన వాళ్ళముఖాలు సూర్యుడిలా వెలిగిపోతున్నాయి! అది ప్రసరించిన మరుక్షణానికి వాళ్ళ ఆలోచనలు సూర్య కిరణాల్లా పరుగెడుతున్నాయి!

రాజేష్ : 'ఈ రోజెంత మంచి రోజు! గురుడు స్కాచ్ కొట్టుకొచ్చాట్ట. ఆ మజాకి తోడు నూతన బూటే 'లేజ్'! ఓహో – స్కాచే కాంబినేషన్ ఖర్చుకాస్త ఎక్కువే అయినా నాన్న నా ఫిక్సన్ రూజీగా వప్పేశాడు. డబ్బు యివాళే యిచ్చేస్తా నన్నాడు. అదృష్టం అంటే యిదీ! ఇలా కలిసి రావాలి. ఈ రోజు ఆనందలోకాల అవధులు తాకి రావాలి!'

శైలజ : 'డైమండ్ నోస్‌రింగు చేయించుకోడానికి నాన్న ఈ రోజే డబ్బిస్తా నన్నాడు. ఇప్పటికే ఆలస్యమైందేమో! ఇవాళే ఆర్డరివ్వాలి, లేకపోతే నా ఫ్రెండ్స్ అడ్వాన్సయిపోతారు. అలా కానివ్వకూడదు, 'ఫ్యాషన్ క్వీన్' బిరుదు పోగొట్టుకోకూడదు. కాలేజీలో చదివినంత కాలం ఆ టైటిల్ నిలుపుకోవాలి!'

మోహన్ : 'టెన్త్ క్లాస్‌కి రాగానే సైకిల్ కొనిస్తానన్నాడు నాన్న, ఇంతవరకు కొనివ్వలేదు. ఇవాళ సగం డబ్బులిస్తానన్నాడు. నా దగ్గరే వుంచుకోమన్నాడు మిగతాది వచ్చే నెల జీతం రాగానే ఇస్తానన్నాడు ఇంకొక్క పది రోజుల్లో హాయిగా సైకిల్ మీద ఎక్కడికైనా రైయ్‌మని పోవచ్చు!'

సునీత : 'అమ్మ నాకు లాకెట్ చేయిస్తానంది ఇంకా డబ్బులు కొరవైనాయంట. అవి నాన్న యీరోజు యిస్తానన్నాడు. ఇక అమ్మ లాకెట్ చేయిస్తుంది, ఎంచక్కా స్కూలుకి పెట్టుకుపోవచ్చు గొప్ప!- తనకే లాకెట్ వుందని సురేఖకి పెద్ద పోజు! నా లాకెట్ చూసి కుళ్ళుకుంటుంది. అంతే కావాలి!'


కమల : 'కమ్మలు మరీ పాతవై పోయాయి. బజార్లోకి కొత్తకొత్త ఫ్యాషన్లవి వస్తున్నాయి. వీటిని కరిగించి యింకాస్త బంగారం పట్టినా వెడల్పాటివి– కామేశ్వరి చేయించుకున్న వాటి కన్నా మంచివి– చేయించుకోవాలి! ఆవిడకన్నా నేనెందులో తీసిపోయాను? ఆయన యివాళే డబ్బిస్తానన్నాడు. సాయంత్రం. కోటాచారిని పిలిపించి ఒకేసారి నా కొత్త కమ్మలకి, శైలజ ముక్కుపుడక్కి, సునీత లాకెట్టుకి ఆర్డరివ్వాలి.'

శ్రీనివాసరావు : 'ఈ పార్టీ ఎవడోగాని డబ్బంటే లెక్కచేసే ఘటంలా లేడు! కూరగాయల బేరం చేయకుండా, పని వెంటనే చేస్తే అడిగినంతా యిస్తానని సూటిగా చెప్పేశాడు. ఇవ్వక చస్తాడా? పని యింత త్వరగా జరిగితే వాడికి బోలెడంత లాభం! పని రాత్రే పూర్తయింది కదా. ఇచ్చిన మాట ప్రకారం అతనొచ్చేలోగ కాగితాలు టైపు చేయించి రెడీగా వుంచాలి. నసగాళ్ళు ఎంత మందొస్తే ఏం లాభం? ఇలాంటి కేసులు పది తగిలితే పంట పండినట్టే!'

*  *  *

వస్తున్న మొత్తం తలుచుకుని శ్రీనివాసరావు మనసు సంతోషంతో తెప్పలా తేలిపోతున్నా, వచ్చిన డబ్బంతా యీ రోజు ఇంట్లోవాళ్ళ కోర్కెలు తీర్చటానికే సరిపోతుందేమోనన్న చింతతో అతని హృదయం

ఓం శ్రీ మాత్రే నమః



నవశక్తి నిలయం నుంచి
భక్తులకు వినూత్న అవకాశము

శ్రీ మురుగన్స్ మరియు జగద్గురువులు ఆశీర్వాదముతో
దైవదత్తమైన వస్తువు రూపొందించు సంస్థ

శ్రీ కంచి కామకోటి శ్రీ జయేంద్ర సరస్వతి,
శ్రీ శృంగేరి శారదాపీఠ మహా సన్నిధానము,
గోండల్ శ్రీ ఆచార్య శ్రీ శరణతీర్థ మహారాజ్
మరియు ఇతర ఋషి తుల్యులు.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) 2¼" × 2¼" | రూ. 500—00 |
| 2. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) 1½ × 1½" | రూ. 300—00 |
| 3. | దృష్టి నివర్తి యంత్రము | రూ. 45—00 |
| 4. | దృష్టి నివర్తి డాలర్ (ఈ యంత్రము కలిగియున్న వారికి దుష్ట శక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టి దోషమును హరించి ప్రమాదములు మొదలైనవి జరగకుండును ఎటువంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, వ్యాపారములోగాని కూడ ఉంచుకొనవచ్చును). | రూ. 37—00 |
| 5. | వివాహప్రాప్తి డాలర్ (వివాహములు త్వరగా జరుగుటకు) | రూ 45—00 |
| 6. | ధనప్రాప్తి డాలర్. | రూ 45—00 |
| 7. | కామాక్షి డాలర్. | రూ 45—00 |
| 8. | శ్రీ చక్రం యంత్రం 3" × 3" | రూ 15—00 |
| 9. | శ్రీ చక్రం డాలర్. | రూ 45—00 |
| 10. | స్ఫటికమాల 54 పూసలు | రూ 60—00 |
| 11. | ఒరిజనల్ తామరమాల 54 పూసలు | రూ 100—00 |
| 12. | నవగ్రహ డాలర్లు (9 రకములు) ఒక్కొక్కటి. | రూ 37—00 |
| 13. | రుద్రాక్షమాల 54 పూసలు | రూ. 250—00 |
| 14. | ఎలక్ట్రానిక్ బ్రాస్‌లెట్ 12 రాసులు ఒక్కొక్కటి | రూ. 20—00 |
| 15. | అష్టలక్ష్మి మరియు ఇతర దేవతా డాలర్ [ఎంబోసిడ్‌నమూనా] | రూ. 105—00 |

ఆర్డరుతో సరుకు విలువపై 25 శాతమును ముందుగా పంపవలెను.
వస్తువులు వి.పి.పి. పోస్టు ద్వారా పంపబడును.

సంప్రదించండి.

విశ్వకర్మజ్ఞ శ్రీ విద్యా వుపాసక స్వామీజీ,
శ్రీ ఎస్. టి. మురుగభూషణం.
(ప్రెసిడెంట్ మరియు సలహాదారుడు)

నవశక్తి నిలయం,

153, లాయడ్స్‌రోడ్, గోపాలపురం, మద్రాసు-600086.

ఫోన్ : 812013. ఉత్తర ప్రత్యుత్తరములు తమిళము మరియు ఇంగ్లీషులో.


# బోనులోపడ్డ ఎలుక

బరువెక్కిన బండిలా భారంగా మూలిగింది. ఆ చింతలోంచి ఇంటో వాళ్ళమీద చికాకు, కోపం కూడ ముంచుకొచ్చాయి!

'వీళ్ళ కోర్కెలతో నా ప్రాణం తీస్తున్నారు! నా కోర్కె మాత్రం వెనకపడిపోతూంది ఇదీ యింకొక్క కేసుదీ కలిపితే నేననుకున్న ఫిక్సెడ్ డిపాజిట్సు పూర్తవుతాయి! అవి పూర్తయితే యిక నిశ్చింతగా వుండొచ్చు! ఆ తర్వాత దేవుడు మేలు చేస్తే హౌస్ కన్‌స్ట్రక్షన్‌కి ప్లాన్ వెయ్యాలి! కానీ వీళ్ళ దర్జాలు చూస్తుంటే నలుగురు నోళ్ళల్లో నానేటట్టున్నాను! చిన్న పిల్ల అంటే పోనీ చాలా కాలం నుంచి అడుగుతున్నారు వాళ్ళ కోర్కెలు తీర్చడం సమంజసమే కాని మిగతా వాళ్ళదే మిడిమేళంగా వుంది శైలజకి ఫ్యాషన్ మోజు ఎక్కడెక్కడి ఫ్యాషన్లూ తనకే కావాలి వాడేమో ఎప్పుడూ ఫ్రెండ్సు, పిక్నిక్ లంటాడు ఇంటిపట్టున ఉండడు. వీళ్ళు చదువులెలా వెలగబెడుతున్నారో! ప్రయోజకులౌతారో నా పరువు తీస్తారో! వీళ్ళ చదువుల గురించి పట్టించుకోడానికి నాకేమో తీరికుండదు నా ధ్యాసతోనే నాకు సరిపోతోంది అవును మరి! దీపమున్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోమన్నారు. ఇదంతా వాళ్ళ కోసమే గద?... అసలింట్లో ఆడదాని కుండాలి యిల్లాంటి వాటిమీద శ్రద్ధ మగవాడికి బయట సవాలక్ష పనులు తను స్వక్రమంగా అఘోరిస్తే కదా, పిల్లల్ని అదుపులో పెట్టటానికి! సగం దీని అలుసే పిల్లలకి. సంపాదిస్తున్నాడని అందరూ అనుకోకుండా గుట్టుగా కాపురం నడుపుకోవాలన్న జ్ఞానమే లేదు. చెప్పినా అర్థం కాదు. హోదాకి తగట్టు వుండొద్దా అంటుంది దానిబొంద! అడ్డమైన గడ్డీ కరవటం హోదాలో భాగమే నముకుంటోంది గాబోలు! దానికి రకానికొక నగ వుంది! డజనుకి పైగా పట్టుచీరలున్నాయి! ఇంకా పట్టుచీరలమీద, నగలమీద భ్రాంతి పోలే! ఎప్పుడూ పాతనగలు చెడగొట్టించటం, కొత్తవి చేయించటం! సంపాదనలేకపోతే ఏం చేసేదో?...'

"నాన్నా! మేం స్కూలుకు వెళ్తున్నాం" అంటూ మోహన్, సునీత గదిలోకిరావటంతో శ్రీనివాసరావు ఆలోచనలు ఆగిపోయాయి.

స్కూలుకి వెళ్తున్నామని చెప్పటాని

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివార్కి హెర్నియా. చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫీలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)








బైద్యనాథ్ వారి సమర్పణ




బైద్యనాథ్

మాదీఫల రసాయనము

సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2

ఫోన్ నెం : 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగారములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/MPR 18T


## బోనులోపడ్డ ఎలుక!

కొచ్చినా, వాళ్ళ రాకలోని అంతర్యం గ్రహించి నవ్వుకొని "నాకు గుర్తుంది లెండర్రా! సాయంత్రం ఆఫీసునుంచి రాగానే మీకు డబ్బిస్తాను. వెళ్ళిరండి" అంటూ వాళ్ళతోపాటు హాలులోకొచ్చాడు

అక్కడ రాజేష్, శైలజకూడ పుస్తకాలు పట్టుకొని నిల్చొని వున్నారు వాళ్ళని చూసి కూడా నవ్వొచ్చి "మీ విషయమూ నాకు గుర్తుంది. వెళ్ళిరండి" అన్నాడు.

కాని వాళ్ళు కదలలేదు.

"మధ్యాహ్నం కాలేజీకి వెళ్ళినప్పుడే యివ్వాలి నాన్నా వాళ్ళకి డబ్బు!" అన్నాడు రాజేష్ అవసరమనట్లుగా.

"అవున్నాన్నా! సాయంత్రం మీ రెప్పుడొస్తారో ఏమో! నేను కాలేజీ నుంచి రాగానే గోల్డ్‌స్మిత్‌ని పిలిపించి ఆర్డరివ్వాలి మరి గోల్డ్‌కి ముందే డబ్బివ్వాలిగా?" అంది శైలజ కూడ.

"మరెలాగమ్మా? నే నొచ్చేది సాయంత్రమే గదా!" వాళ్ళ ఉద్దేశమేమిటో అర్థంకాక అడిగాడు శ్రీనివాసరావు

"మధ్యాహ్నమోసారి ఇంటికొచ్చి వెళ్ళండి" అంటూ వంట గదిలోంచి వచ్చింది కమల.

భర్తకి దగ్గరగా వచ్చి చెవిలో చెప్పింది. "ఉదయమే డబ్బు వస్తుందన్నారుగా! మీ రొచ్చేదాకా అంత డబ్బు దగ్గరుండటం మంచిది కాదు!"

భార్య సలహా ఉచితంగా తోచిందతనికి.

"సరే! ఎలాగో వీలుచూసుకొని మధ్యాహ్నమోసారి వస్తా లే. మీరు వెళ్ళండి—టైమైంది!" అని వాళ్ళని సాగనంపాడు.

వాళ్ళ ముఖాల్లో ఫ్లడ్‌లైట్స్ వెలిగి కాలేజికి కాళ్ళు సాగాయి.

*　　*　　*

మధ్యాహ్నం పిల్లలందరి భోజనాలయ్యాయి. మోహన్, సునీత స్కూలుకి వెళ్ళారు. రాజేష్, శైలజ తండ్రి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు ఒక పక్క కాలేజికి టైం అవుతున్నా శ్రీనివాసరావు యింకా రాలేదు.

విసుక్కుంది శైలజ "ఏమిటే! కాలేజి టైం అవుతున్నా నాన్న యింకా రాలేదు ?" అని

మరికొద్ది నిమిషాలు చూసి యిక ఉండ

బట లేక "అమ్మా నాన్నగారి దగ్గర మనీ తీసుకొని వుంచు లాస్ట్ మినిట్‌లో ఏందుకు లే అంటారు ఒప్పుకోకు! నాకు లాస్ట్ పీరియడ్ లేదు. త్వరగా వచ్చేస్తాను" అని లోపల వున్న తల్లికి బిగ్గరగా చెబుతూ కాలేజికి పరుగెత్తింది.

రాజేష్ మాత్రం కాలేజి పోయినా ఫరవా లేదన్నట్లుగా తాపీగా కూర్చున్నాడు.

కమలకి కూడా ఆశ్చర్యంగా వుంది! 'పిల్లలు కాలేజికి వెళ్ళే టైం తెలుసు కదా! ఎందుకు ఆలస్యం చేశాడబ్బా?' అనుకుంటూ తనూ బయటి గుమ్మం దగ్గరకు వచ్చి ఎదురు చూస్తూ నిల్చుంది.

ఓ పదినిమిషాలు ఎదురు చూసి లోపలికి రావటానికి వెనుదిరిగేటంతలో ఇంటి ముందు జీప్ ఆగిన శబ్దమై వీధిలోకి చూసింది. జీప్ నిండా జనం వున్నారు, భర్తని కూడ గుర్తించింది. ఆలస్యమైంది గనుక ఆఫీసు జీప్‌లో వచ్చాడనుకుంది.

భర్తతోపాటు జీప్ నుంచి అంతా దిగుతుంటే 'వీళ్ళంతా ఎవరు!' అనుకుంది, ఆశ్చర్యంగా. 'ఒక్కడే రాకుండా యింత మందితో వచ్చాడెందుకు? ... ఇదేమిటి! తనతోపాటు అందర్నీ లోపలికి తీసుకొస్తున్నాడు, కొంపదీసి వీళ్ళందరికీ భోజనం పెట్టమనడు గదా' అని ఆమె మరింత ఆశ్చర్యపడుతుండగా, శ్రీనివాసరావుతోపాటు వాళ్ళందరూ యింట్లోకి ప్రవేశించారు.

వచ్చినవాళ్ళు వాళ్ళింటివాళ్ళే కుర్చీలు లాక్కొని కూర్చుంటూ వుంటే ఆమెకింకా అయోమయంగా వుంది. భర్త పక్కకి వెళ్ళి నెమ్మదిగా "ఎవరండీ వీళ్ళంతా?" అని అడిగింది. అతను పలకలేదు.

అతని ముఖంలో జీవకళ లేదు. ఏ భావమూ వ్యక్తం కావటంలేదు. నిరామయమైన చూపులతో ఏదో కొత్త లోకంలోకి వచ్చినట్లుగా చూస్తున్నాడు.

అతని వాలకం ఆమెకి కంగారు పుట్టించింది.

ఆగంతకులలో గంభీరంగా కనిపిస్తున్న వ్యక్తి, భర్తకి మరో ప్యాంటు తెచ్చివ్వమని ఆమెకి చెప్పి శ్రీనివాసరావుని తొడుక్కున్న ప్యాంటు విప్పమన్నాడు.

దాంతో ఆమెకి ఆందోళన అధికమై ఉద్రేకానికి తట్టుకోలేక భర్తని గట్టిగానే అడిగింది "ఎవరండీ వీళ్ళు! ఏమిటిదంతా?"

శ్రీనివాసరావుకి బదులు ఆ వ్యక్తి సమాధానం చెప్పాడు.

"చూడమ్మా, నువ్వేం కంగారుపడకు. మేము యాంటి కరప్షన్ బ్యూరో - అంటే అవినీతి నిరోధకశాఖ అధికార్లం. మీ వారు ఆఫీసులో లంచం తీసుకుంటుంటే పట్టుకున్నాం - ఇల్లు సోదా చెయ్యటానికి వచ్చాం. అతనికి ప్యాంటు తెచ్చివ్వు" అని చెప్పి ఇంటిని పరిశీలనగా చూడసాగాడు.

ఆ మాటలు వినగానే ఆమె గుండెలో పిడుగులు పడ్డాయి! కాళ్ళలో వణుకు ప్రారంభమైంది! తడబడుతున్న నడకతో మరో ప్యాంటు తెచ్చి భర్త కిచ్చింది. అతను విప్పిన ప్యాంటును వాళ్ళు స్వాధీనం చేసుకున్నారు.

దుఃఖం ఉబికి వస్తూంటే గాద్గదిక స్వరంతో "ఒరేయ్, రాజా! మీ నాన్నగారి దగ్గరకి రా!" అని ఆర్తితో పిలిచింది తమకి ఆసరా అన్నట్లు.

బయటే నిల్చుని వున్న రాజేష్ ఆ అధికారి మాటలు విన్న మరుక్షణం నుంచే ముచ్చెమటలలో మునిగి తేలుతున్నాడు! ధైర్యం చేసి లోపలికి రాలేకపోయాడు!

"ఆ బీరువా తెరవండి!" ఆదేశించాడా అధికారి.

గజగజ వణికిపోతూంది కమల. ఏడుపు నాపుకోలేకపోతూంది, ఏం చేయాలో తోచక మిన్నకుండి పోయింది.

"మీరు ఆలస్యం చేస్తే లాభంలేదు; త్వరగా తెరవండి!" హూంకరించాడు అధికారి.

తత్తరపాటుతో తాళాలు తీసికెళ్ళి బీరువా తెరిచింది.

అధికారి బీరువా గాలిస్తుంటే గుండెలు కంపించాయి భార్యాభర్తలకి!

అన్ని అరలు వెతికి కొన్ని బ్యాంక్ పాస్ పుస్తకాలు, నగలు బయటికి తీసి వాటి వంక విజయగర్వంగా చూశాడధికారి.


అవి చూస్తూనే గొల్లుమంది కమల!

నగలను పరిశీలిస్తూ వ్యాఖ్యగా అన్నాడు అధికారి "ఏందుకమ్మా, యిప్పుడేడవటం? అవినీతి సంపాదనకి ఆశ పడకుండావే వుండవలసింది!"

పాస్ బుక్‌ల పేజీలు తిప్పిచూస్తూ "ఏమయ్యా శ్రీనివాసరావ్? ఆఫీసులో ఏదో బుకాయించావ్! యీ కొద్ది సంవత్సరాల్లోనే యిన్నివేలకి ఫిక్స్‌డ్ డిపాజిట్లా ... యిన్ని నగలు కూడ చేయించావా - అచ్చంగా నీ జీతం లోంచే?" అని ప్రశ్నించాడు.

అప్పటివరకు చైతన్యరహితంగా నిలబడిన శ్రీనివాసరావు కన్నీళ్ళు కారుస్తూ ప్రాధేయపడ్డాడు

"సార్! భూమి మీద వచ్చే ఆదాయం, దాంతో కష్టం మీద జీతంతో మిగుల్చుకున్నదీ కలిపి పిల్లల కోసం దాచాను సార్! ఆ నగలు దాని పుట్టింటి వాళ్ళు చేయించినవి ... నా ఉద్యోగం వుంటుందో వూడుతుందో! పిల్లలకి అన్నం పెట్టేవాళ్ళవుతారు! వీటినన్నా






డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**టి వి వి - యమ్మిగనూరు**

నత్తివున్నవారు చిన్న పిల్లలతో ఎక్కువగా మాట్లాడితే పిల్లలకు కూడా నత్తి వస్తుందంటారు. నిజమా ? నత్తి వంశపారంపర్యంగా వంక్రమిస్తుందా?

చిన్న పిల్లలు పెద్దవారిని అన్ని విధాలా అనుకరిస్తారు గనుక వారితో అస్తమానము "నత్తి"గా మాట్లాడటంవల్ల వారు అదే మామూలుమాట అనుకొని ఆ నత్తిమాటకే అలవాటు పడిపోవటం జరుగుతుంది. అంతే వారికి స్వతహాగా నత్తిరాదు. నత్తి వంశపారంపర్యంగా వచ్చే అవకాశంలేదు.

**పి. ఆర్ - ధర్మవరం**

నా వయస్సు 25 సం. లు. ఇంకా పెళ్లి కాలేదు. నాకు మూత్రంలో షుగర్ కొంచముగా ఉన్నది. దీనిని నివారించే మార్గం తెలుపండి. నేను పెళ్లి చేసుకొనవచ్చునా ? ఎక్కువగా కష్టపడి పనిచేయవచ్చునా ?

డయాబెటిస్ ఉన్నవారు ఆహార నియమాలను విధిగా పాటించాలి. ఆహారంలో పిండి పదార్థాలు, చక్కెర మొదలయిన వాటివాడకం తగ్గించాలి.

ప్రతిరోజూ మూత్ర పరీక్ష తనంతట తానుగానే చేసుకొని, ఆ పరీక్ష ఫలితాన్ననుసరించి ఇన్సులిన్ మోతాదును నిర్ణయించుకొని ఇంజక్షన్ రూపంలో తీసుకోవలసి ఉంటుంది. వైద్యుల సలహా ప్రకారం యాంటీ డయాబెటిక్ మాత్రలు వాడవచ్చును.

వివాహానికి డయాబెటిస్ ఏమాత్రం ఆటంకం కలిగించదు. మీరు కష్టపడి పనిచేయటంలో తప్పులేదుగాని ఎక్కువగా అసలట కలుగకుండా చూసుకోవటం అవసరం.

**పి. హెచ్ గన్ ఎస్ ఆర్ తెనాలి**

మా అబ్బాయి వయసు 7సం.లు. వానికి కాళ్లకి, చేతులకి గజ్జి, దురదలు ఎప్పుడూ ఉంటాయి. పెన్సిలిన్ ఇంజక్షన్‌లు ఇస్తుంటే తగ్గి మరల పది రోజులలో తిరిగి వస్తున్నవి. వీటికి శాశ్వత నివారణకు ఏమి చేయవలెను?

గజ్జి కురుపులనబడే 'స్కేబీస్' ఒక పెన్సిలిన్ ఇంజక్షన్లు చేసినంత మాత్రాన తగ్గే అవకాశం లేదు. ఈ రోగం అకారస్ స్కేబియై అనే క్రిమి వల్ల వస్తుంది. ఈ రోగం పూర్తిగా పోవాలంటే చర్మాన్ని బాగారుద్ది స్నానం చేసిన తర్వాత 20 శాతం బెంజైల్ బెంజోయేట్— ముఖం మినహా శరీర భాగాలంతటికీ పై పూతగా పూయవలసిఉంటుంది. తిరిగి 12గంటల తర్వాత ఇంకొకసారి పూసి, మరలా 12 గంటల తర్వాత స్నానం చేయించాలి. మళ్లీ వారం తర్వాత ఇలా చేయవలసి ఉంటుంది. రోగి వాడె గుడ్డలు, దుప్పట్లు గలీబులు, మొదలయినవి వేరే ఉంచి వాషింగ్‌సోడాతో బాగాఉడికించి తిరిగి వాడవలసి ఉంటుంది.

**వి ఎస్ మ గాషు**

నావయస్సు 19 సంవత్సరములు, నాకు అప్పుడప్పుడూ రెండు పిరుదులకు మధ్య భాగమున అస్పష్టమైన బుడిపెలాంటిది వస్తూ ఉంటుంది. ఈ బుడిపెనుండి రక్తము కారదు. పిరుదుల మధ్య రాపిడి ఎక్కువయినపుడు బాధగా ఉంటుంది.

ఈ లక్షణం "సెంటినెల్" పైల్స్‌ని తెలియజేస్తుంది. అంటే ఇది చర్మంలో గుద స్థానానికి వెలుపల ఉండే చిన్నకాయవంటిదని అర్థం దీనికి సర్జన్ల సలహా పొంది గిత్స చేయించుకోవలసి ఉంటుంది.

---

వదిలెయ్యండి సార్ !" అంటూ అధికారి కాళ్ళమీద పడ్డాడు.

"ఛఛ! ఇదేంపనయ్యా ? జరిగేదేదో జరుగుతుంది. ధైర్యంగా వుండాలి ! లేలే !" అంటూ అధికారి అతనిని పైకి లేవదీశాడు.

ఏదో తెలివి వచ్చినట్టుగా వెంటనే అందుకుంది కమల.

"అవునండీ! పిల్లలకు, నాకు అప్పుడప్పుడు మా పుట్టింటివాళ్ళు పెట్టిన ఎగలండీ యివన్నీ ! లేకపోతే మా కంత డబ్బెక్కడిది?"

ఆ మాటకి ఫక్కున నవ్వాడు అధికారి.

"అవునమ్మా ! మీకు డబ్బెక్కడిదీ ! ఈ సోఫాసెట్టు, గాడ్రెజ్ బీరువాలు, డన్‌లప్ పరుపులు, ఫ్రిజ్, టేప్‌రికార్డరు, లక్షాధికార్లు వేసుకొనే యీ కుర్చీలు ... మీ బీదరికాన్నే చాటుతున్నయ్ ! అలాగే ! మీ పుట్టింటివాళ్ళెంత భాగ్యవంతులో, మీ కెన్ని భూములున్నాయో అన్నీ విచారించి మీ వస్తువులు మీకే అప్పగిస్తాం. చెప్పాను గదా కంగారేమీ లేదని, మీరు కాసేపు గమ్మునుంటే మా పని పూర్తిచేసుకుంటాం" అని చేతిలో వాటి వన్నిటినీ మరో అధికారి అందించాడు.

అధికారులు రిపోర్టు వ్రాసుకుంటున్నంత సేపూ శ్రీనివాసరావు ప్రాధేయపడుతూనే వున్నాడు వాటిని వదిలేయమని.

అప్పటికే చుట్టుపక్కల వాళ్ళు చాటు మాటుగా చూస్తున్నారు, యీ తతంగమంతా అటు పరువూ పోయి, యిటు కూడబెట్టిన డబ్బు, నగలూ పోతున్నా, యని వివశురాలై తల గోడకేసి కొట్టుకుంటూ ఏడుస్తోంది కమల.

రాజేష్ కారే కన్నీళ్లని తుడుచుకుంటూ లోపలికి వచ్చి, తల్లిని వారిస్తూ పక్కనే కూర్చున్నాడు బిక్కమొహంతో.

"ఏడవకమ్మా ? అలా అల్లరి చేస్తూ మా పనికి ఆటంకం కలిగించకూడదు, పూరుకో!" అని మందలించాడు అధికారి

మరి కొంతసేపటికి రిపోర్టు పూర్తిచేసి, శ్రీనివాసరావుని సొంత పూచీకత్తు మీద వదిలిపెట్టి వచ్చిన వాళ్ళంతా జీపులో వెళ్ళిపోయారు.

బావురు మంటూ భర్తని చుట్టేసింది కమల !

అశ్రుతిభుడై వెళ్లినవాళ్ళ వంకే కళ్ళప్పగించి చూస్తుండిపోయాడు శ్రీనివాసరావు.

బోనులోపడ్డ ఎలుకలా ఉంది అతనిస్థితి!